# సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,11 డిశంబర్ 2023




# 45 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**దెందులూరు, మేజర్‌న్యూస్:** కరణం కుమార్, రీజినల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారి, ఏలూరు వారికి రేషన్ బియ్యం అక్రమముగా రవాణా జరుగుచున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచార ప్రకారం వారి ఆదేశాల మేరకు దెందులూరు మండలం గుండుగొలను జంక్షన్ జాతీయ రహదారి పై అక్రమ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఏపీ 39యూఎ స్ 3982 నెంబరు గల మహేంద్ర బోలోరో వాహనము ఆపి విజిలెన్సు, రెవిన్యూ, పౌర సరఫరా అధికారులు తనికీ చేయగా 45 క్వింటాళ్ళ రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుచున్నట్లు గుర్తించారు.వ్యాను డ్రైవర్ విజయవాడ కు చెందిన ఏనుగు ప్రవీణ్ ను ప్రశ్నిoచగా విజయవాడ సింగ్ నగర్ కు చెందిన సుబ్రహ్మణ్యం సింగ్ నగర్ పరిసర ప్రాంతాలలో కిలో బియ్యం రూ .12లకు కొనుగోలు చేసి కాకినాడకు చెందిన చోడిశెట్టి కాశికి కిలో.16లకు అమ్ముచున్నట్లుగా తెలియచేసారు. ఈ తనికీలో రూ.1 లక్ష,80వేలు విలువ కలిగిన బియ్యం 9,33,850 వాహనము సీజ్ చేసి ఏనుగు ప్రవీణ్, సుబ్రహ్మణ్యం, చోడిశెట్టి కాశి , వాహనము ఓ నర్ నారపోగు రమేష్ అను వారిపై నిత్యవసరవస్తువుల చట్టం 1955 ప్రకారం కేసు నమోదు చేయడమైనది. ఈ తనికీ నందు విజిలెన్సు సీఐ పి.శివరామ కృష్ణ, రెవిన్యూ, పౌర సరఫరా అధికారులు పాల్గొన్నారు.



# సామాజిక వర్గీయులు ఐక్యతతో

## మెలగడం మంచి సాంప్రదాయం - ఎమ్మెల్యే నిమ్మల





**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** సమాజంలో ఒకే సామాజిక వర్గీయులు ఐక్యతను చాటుకునేలా ఒక చోట కుటుంబ సభ్యులతో కార్తీక మాసంలో వన భోజనాలు ఏర్పాటు చేసుకోవడం మంచి సాంప్రదాయమని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మలరామానాయుడుఅన్నారు. ఆయన ఆదివారం స్థానిక క్షత్రియ కళ్యాణమండపం లో క్షత్రియుల ఆధ్వర్యంలో, స్థానిక ఏఎంసి మార్కెట్ యార్డులో శ్రీ కృష్ణ యాదవ సంఘ ఆధ్వర్యంలో, పెద్ద సాయిబాబా గుడి రోడ్‌లో శ్రీ అడబాల గార్డెన్స్‌లో శ్రీకృష్ణదేవరాయ సంఘ ఆధ్వర్యంలో,శిడగం సత్యనారాయణ లేఔట్‌లో తెలుకుల సంఘ ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ముందుగాఆయాకార్యక్రమాల్లో పాల్గొన్న సామాజిక వర్గీయులకు శుభాకాంక్షలుఅందజేశారు.అందర్నీ ఆప్యాయతతో పలకరించారు.ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### జాతీయ లోక్ అదాలత్‌లో

# 1908 కేసుల పరిష్కారం



**ఉమ్మడి ప.గో. జిల్లా ప్రజా న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ వెల్లడి**

**ఏలూరు, మేజర్‌న్యూస్ :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ,ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రన్యాయసేవాధికారసంస్థ అమరావతి ఆదేశానుసారంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఏలూరుఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా ఈనెల9తేదీన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కు జిల్లా వ్యాప్తంగా 36 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగినది. 1908 పెండింగ్ కేసులు పరిష్కరించడం జరిగింది.వీటిలోఏలూరులో9బెంచీలు,భీమవరం4,కొవ్వూరు4 నరసాపురం3,తణుకు5 తాడేపల్లిగూడెం4, పాలకొల్లు 1, నిడదవోలు 2,జంగారెడ్డిగూడెం2, చింతలపూడి 1, భీమడోలు 1 కోర్టుల పరిధిలో బెంచి లను ఏర్పాటు చేయడం జరిగిందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తిసిపురుషోత్తంకుమార్ఆదివారం తెలియజేశారు.జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లావ్యాప్తంగా 1908 పెండింగ్ కేసులను పరిష్కారం చేయడం జరిగిందని, ఇందులో 1610 క్రిమినల్ కేసులు,40 కుటుంబ వివాద కేసులు, 111 మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు, 147 సివిల్ కేసులను రాజీ చేయగా 151 ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కారం అయ్యా యని తెలిపారు. వీటిలోఏలూరు 428 భీమవరం304,చింతలపూడి103, జంగారెడ్డిగూడెం 138, కొవ్వూరు 169, నర్సాపురం 162, పాలకొల్లు 58, తాడేపల్లిగూడెం 185, తణుకు 230, నిడదవోలు68 మరియు భీమడోలు 63 కేసులు (పెండింగ్ కేసులను) ఈజాతీయలోక్ అదాలత్ నందు పరిష్కరించామని తెలిపారు.వీటితో పాటుగా జిల్లా వ్యాప్తంగా 6804 పెట్టి కేసులను కూడా రాజీ చేయడం జరిగింది.జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి తోడ్పడిన న్యాయవాదులకు, పోలీస్ అధికారులకు, రెవెన్యూ సిబ్బందికి, ఇన్సూరెన్స్ అధికారులకు, బ్యాంకు అధికారులకు, చిట్ ఫండ్ ప్రతినిధులకు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, బిఎస్ఎన్ఎల్ వారికి, జిల్లా పంచాయతీ శాఖ వారికి, పత్రిక విలేకరులకు, ఆల్ ఇండియా రేడియో విజయవాడ వారికి, రవాణాశాఖ అధికారులకు, ఎక్సైజ్ అధికారులకు, రైల్వే శాఖ అధికారులకు, అడ్వకేట్ క్లర్కు లకు, అగ్రికల్చరల్ అధికారులకు, మిగతా శాఖల అందరికీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తిసి.పురుషోత్తమ కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ-కం- సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కె రత్న ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

# 2వేల మంది వృద్ధులకి

## దుస్తులు పంపిణీ

**- ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎంపీ బీద మస్తాన్ రావు**





**కైకలూరు, మేజర్‌న్యూస్:** వృద్ధులైన పెద్ద వారి అందరికి ఈ రోజునఅమ్మా-నాన్న సహాయక సేవా సంస్థ సేవలుఅందించటం నాఅదృష్టంగా భావిస్తున్నానని శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు కైకలూరు విజ్ఞాన్ కాలేజీ నందు దూలం నాగేశ్వర రావు అమ్మా-నాన్న సహాయక సేవా సంస్థ ద్వారా వారి కుటుంబ సభ్యులు, ముఖ్య అతిధి రాజ్య సభ సభ్యులు బీద మస్తాన్ రావు తో కలసి వృద్ధులైన తాత అవ్వలకు సుమారు 2 వేల మందికి పంచెలు, చీరలను అందించారు. ఈ సందర్భంగా రాజ్య సభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ 15 సంవత్సరములుగా అమ్మా-నాన్న సహాయక సేవా సంస్థ ద్వారా సేవలు అందిస్తున్న డిఎన్ఆర్ కి మరియు వారి కుటుంబ సభ్యులకు అభినందనలని, అలాగే కైకలూరు నియోజకవర్గమునకు ఎలాంటి అభివృద్ధి చెయ్యాలన్న ముందు వరసలో ఉంటానని తెలియచేశారు. ముందుగా అతిధులుగా విచ్చేసిన వారందరికీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ దుశ్శాలువాలు కప్పి ఆహ్వానిచ్చారు. అనంతరం వృద్ధులైన పెద్దలు తాత అవ్వ లకు పంచెలు చీరలు అందించారు. ఈ కార్యక్రమంలో ముదినేపల్లి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, మండవల్లి ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీ రామ దుర్గాప్రసాద్, ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ, సర్పంచ్ యడాలి నాగేశ్వరరావు, పిఏసియస్ అధ్యక్షులు వడుపు రామారావు, పంజా రాంబాబు, నీలపాల రామకృష్ణ, మేదూరి వెంకటేశ్వరరావు, అంకెం నరసయ్య, అచ్యుత రాంబాబు, మాజీ జడ్పీటీసీ చన్నంశెట్టి కోదండ రామయ్య, ఆటపాక ఉప సర్పంచ్ బావిశెట్టి నాగేశ్వరరావు, ప్రొఫెసర్ సుధాబత్తుల విజయ్ కుమార్, పేటేటి వివేకానంద, విజ్ఞాన్ కాలేజీ ప్రిన్సిపాల్ రంగారావు, తెల్లా గణపతి, నియోజకవర్గ వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# 12న రాష్ట్ర గవర్నర్ నజీర్ గాలాయి గూడెం రాక

**పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశం**



**ఏలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర గవర్నర్ ఈ నెల 12వ తేదీ మంగళవారం జిల్లాకు రానున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఈ నెల 12వ తేదీన దెందులూరు మండలం గాలాయిగూడెం లో 'విక్ సిత్ భారత్ సంకల్ప్ యాత్ర'లో పాల్గొంటున్న సందర్భంగా ఈ మేరకు ఆయా అధికారులకు గవర్నర్ పర్యటనకు సంబంధిన విధులను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.గవర్నర్ పర్యటనకు పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లు చేయాలనీ జిల్లా పోలీస్ సుపేరింటేడెంట్ ను ఆదేశించారు. గవర్నర్ పర్యటించే మార్గంలో పారిశుధ్య పరిస్థితులు ఉండేలా ఉండాలని, గవర్నర్ పాల్గొనే కార్యక్రమం పరిసరాలలో పరిశుభ్రమైన పరిస్టితులు ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారినిఆదేశించారు.కార్యక్రమంజరిగే ప్రదేశంలో షామియానా,డయాస్,తదితరఏర్పాట్లుచేయాలనీ, గవర్నర్ కాన్వాయ్ పర్యటించే మార్గంలోఅవసరమైన ప్రదేశాలలో రోడ్లకు మరమత్తులు చేయాలనీ రోడ్లు, భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్‌ను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం జరిగేఆసాంతం విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయంలేకుండా చూడాలని ట్రాన్స్కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు..కార్యక్రమం జరిగే ప్రదేశంలో అత్యవసర మందులతో ంబులెన్సు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారుకేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై సంబంధిత అధికారులు స్టాల్స్ ఏర్పాటుచేయాలని ఆదేశించారు.జిల్లాలో రాష్ట్ర గవర్నర్ పర్యటన విజయవంతం చేసేందుకు అన్నిశాఖలఅధికారులు సమన్వయ ముతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు.

# పాత్రికేయుల కార్తీక సమారాధనలో

## పాల్గొన్న పలు పార్టీ నాయకులు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం ఏరియా ప్రెస్‌క్లబ్‌అధ్యక్షుడు తమ్మిశెట్టి రంగ సురేష్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ గెడ్డింగ్ వద్ద జరిగిన కార్తీక వన సమారాధనలోతొలుతజమ్మిచెట్టుకిపూజలు నిర్వహించారు.రాంప్రసాద్ దంపతులు, లక్ష్మయ్య దంపతులు, బాల బాలాజీ దంపతులు పూజలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ , యువనేత కొట్టు విశాల్, పార్టీ నాయకులు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కార్యక్రమాలు నిర్వహించిన పాత్రికేయులు చేస్తున్న సేవలను మరువలేని అంటూ కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ పాలసీన అనుసరించి పాత్రికేయులకు తగువిధంగా న్యాయం చేయడానికి తనవంతు తన సహకారం అందిస్తానని పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ముందుగా భారతీయ జనతాపార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ, నరిసే సోమేశ్వరరావు పలువురు నాయకులు ఇటీవల మృతి చెందిన పాత్రికేయుల చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బొలిశెట్టి శ్రీనివాస్ కార్తీక వన సమారాధనకు హాజరై రానున్న కాలంలో పాత్రికేయుల సమస్యలపై స్పందించారు.సమయపాలన లేకుండా కష్టపడే పాత్రికేయులకు రానున్నకాలంలోవారి సమస్యలపై తప్పనిసరిగా స్పందించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. పాత్రికేయుల కార్తీక వన సమారాధనలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి హాజరై గత 30 సంవత్సరాలుగా పాత్రికేయులు పడుతున్న సమస్యలపై స్పందించారు. అవసరమైతే చంద్రబాబు నాయుడును ప్రార్థించి మరి పాత్రికేయుల సమస్యలకుఅన్నిపరిష్కారాలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు

# రైతులు అధైర్య పడవద్దు ప్రభుత్వం ఆదుకుంటుంది

**పంట పొలాలు పరిశీలించి రైతులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే**



**పెదవేగి,మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిపెదవేగి మండలంలోని బాపిరాజుగూడెం, కూచింపూడి న్యాయంపల్లి గ్రామాల్లో మిచౌంగ్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.అలాగే తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. బాధిత రైతులకు అధైర్య పడవద్దని, జగనన్న ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సొసైటీ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉన్నత విద్య ప్రతివిద్యార్థి లక్ష్యం కావాలి

**ఎడ్ మిమ్ ఓవర్సీస్ కన్సల్టెన్సీని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్**

**భీమవరం,మేజర్‌న్యూస్:** ఉన్నత విద్యను అభ్యసించాలన్నదే ప్రతి విద్యార్థి లక్ష్యమని, వారి ఆశయాలకు అనుగుణంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, విదేశాల్లో విద్యను అభ్యసించే వారి కోసం ఇటువంటి ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీని ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం జెపి రోడ్డులో ఎడ్ మిమ్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, ఇందులో భాగంగానే ప్రతిభ కలిగిన విద్యార్థులకు విదేశీ విద్యను కూడా అందిస్తున్న విషయాన్ని ప్రతి విద్యార్థులు గుర్తుంచుకోవాలని అన్నారు. ఇష్టపడి చదివితే విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించుకోవడానికి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. విదేశీ విద్య కోసం విద్యార్థులు ఏ విధంగా ప్రిపేర్ కావాలి, ఇంటర్వ్యూలలో ఏ విధంగా విజయం సాధించాలి అనే దానిపైఈసెంటర్ పూర్తి స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తుందని అన్నారు. అయితే మెట్రో సిటీలో ఉండే సెంటర్ ను భీమవరంలో ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు అతి సమీపంలో ఈ సెంటర్ ఉండటం వల్ల తల్లిదండ్రులకు కూడా ఆర్థిక భారం కొంతవరకు తగ్గుతుందని అన్నారు. భీమవరం విద్యాహబ్‌గా, వైద్య పరంగా, వాణిజ్య రంగంగా, ఆక్వా పరిశ్రమరంగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. భీమవరంలో దేశంలోనే టాప్ టెన్ ఇంజనీరింగ్ కాలేజీలు ఎస్ ఆర్ కె ఆర్, విష్ణు ఇంజనీరింగ్ సంస్థలు ఉన్నాయని అన్నారు. డిఎన్ఆర్ విద్యా సంస్థ అంటేనే ఒక బ్రాండ్ అని అన్నారు. బ్రాంచ్ మేనేజర్ మంజూష అభిలాష మాట్లాడుతూ విదేశాల్లో విద్య, ఉన్నత ఉద్యోగం ఇవే మొదటి ప్రాధాన్యత అని, యుఎస్ఎ, యుకే, ఆస్ట్రేలియా, కెనడా, ఐర్లాండ్, జర్మనీ, సింగపూర్, దుబాయ్ తదితర దేశాల్లో విస్సా దరఖాస్తు పక్రియ, చదువుకునే సమయంలోఅక్కడ అవకాశాలను పూర్తిగా తెలియజేస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తనయుడు, వైసిపి రాష్ట్ర యువత నాయకులు గ్రంధి రవితేజ, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జిల్లా ఎంపీపీలసంఘంఅధ్యక్షులుపేరిచర్లవిజయ నరసింహ రాజు, ఎస్ఆర్కె ఆర్ కాలేజీ సిఎస్ సిహెచ్ఓడి డాక్టర్ చంద్రశేఖర్ వాసం శెట్టి, మావుళ్ళమ్మ దేవస్థానం చైర్మన్ మానేపల్లి నాగన్న బాబు, గొట్టుముక్కల పద్మరాజు, శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.



## కార్తీక వన సమారాధనలు సామాజిక బాధ్యతను, ఐకమత్యాన్నిచాటతాయి

**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** రెడ్డి కార్తీక సమారాధనలో స్థానిక తాళ్ల ముదునూరు పాడు పుంతలో ముసలమ్మ గుడి సమీపంలో తాళ్లముదునూరు పాడు రెడ్డి సేవా సమితి కార్తీక వన సమారాధనలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన పిల్లలకు మంత్రి చేతుల మీదుగా సత్కారాలు చేసి పురస్కారాలు అందజేశారు. రెడ్డి సేవా సమితి నిర్వాహకులు మంత్రి కొట్టును ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక వర్గాల ఐక్యతకు కార్తీక వన సమారాధనలు దోహదపడతా యన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి ప్రెసిడెంట్ కర్రి రవికుమార్ రెడ్డి, సెక్రటరీ సత్తి వెంకట రామకృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ మేడపాటి జనార్దన్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కర్రి వరహాల రెడ్డి, కొవ్వూరి నాగేంద్ర రెడ్డి, ద్వారంపూడి కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యంతో సామాజిక ఔన్నత్యాన్ని చాటాలి

**-కాపు కార్తీక మన సమారాధనలో డిప్యూటీ సీఎం 'కొట్టు' పార్టీల రహితంగా హాజరైన ప్రముఖ నాయకులు**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** ఐకమత్యంతో సామాజిక ఔన్నత్యాన్ని చాటాలని కాపు సామాజిక వర్గానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం వెంకటరామన్నగూడెం గ్రామంలోని బండారు నాగన్న గారి తోటలో ఆదివారం తాడేపల్లిగూడెం కాపు సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనాభాపరంగా కాపులు అత్యధికంగా ఉన్నప్పటికీ విద్యాపరంగా వెనుక పడటంతో ఆర్థికంగా అభివృద్ధి చెందలేకపోయామనిసామాజిక వర్గ స్వభావాన్ని వివరించారు. తరతరాలుగాకాపు సామాజిక వర్గం వ్యవసాయ రంగాన్ని నమ్ముకుని ఉండటంతో ఇతర రంగాలలో అభివృద్ధి చెందకుండా దానికే పరిమితం అయిపోయింది అన్నారు.ఒకనాడు భూస్వాములుగాఉన్నకాపు కుటుంబాలు ఆ తర్వాత సంతతిపెరగడంతో చిన్న, సన్నకారు రైతులుగా మిగిలిపోయారన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా ప్రభుత్వమే పిల్లల చదువులు ఖర్చు భరించడం వచ్చినప్పటి నుంచి కాపు సామాజిక వర్గంలోని పిల్లలు కూడా ఉన్నత చదువులు చదువుకుని వృద్ధిలోకి వెళుతున్నారన్నారు. వచ్చే తరాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడం ఖాయమన్నారు. అయితే అంతర్గత పోరుకు వెళ్లకుండా కాపులంతా ఐక్యంగా ముందుకు సాగి సామాజిక వర్గం ఔన్నత్యాన్ని సమాజానికి చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీలు, రాజకీయాలు పక్కనపెడితేమన సామాజిక వర్గం అభివృద్ధి చెందవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనికోసం మన సామాజిక వర్గం నుంచి నాయకులు ఏ పార్టీలో ఉన్న, ఎక్కడ ఉన్న మనవాళ్ళు అభివృద్ధికి దోహదపడటంలో ముందుంటారని తాను భావిస్తున్నానన్నారు. కాబట్టి రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి కాపు సామాజిక వర్గం అభ్యున్నతికి కాపు నాయకులంతా కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. అలాగే మన సామాజిక వర్గంఅభివృద్ధికిపాటుపడేవారినిమనం గుర్తించాలన్నారు. అనంతరం ఆయన కార్తీక వన సమారాధనలో పాల్గొన్నారు. వనభోజనాలు ఏర్పాటు చేసిన తోట అంతా కలియతిరిగి అందరినీ ఆప్యాయంగా పలకరిం చారు. భోజనాలు చేశారా? ఎలా ఉన్నాయి అంటూ అడిగి తెలుసుకు న్నారు. ఏ లోటు రాకుండా అందరికీ అన్ని సమృద్ధిగా అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్తీక వన సమారాధనకు హాజరైన కాపు సోదర సోదరీమణులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో సమర్ధవంతంగా నిర్వహించిన నిర్వహకులను డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అభినందించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం నలుమూలల నుంచి కాపు సోదర సోదరీమణులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో వేలాదిగా తరలివచ్చారు.పెద్దఎత్తునకాపుసామాజిక వర్గం తరలిరావడం, ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో ఎంతో ఉల్లాసంగా, ఆహ్లాదకరంగా కోలాహల వాతావరణంలోకాపు కార్తీక వనసామారాధన విజయవంతంగా జరిగింది. ఇంకాఈసందర్భంగా మాజీ శాసనసభ్యులు ఈలి నాని, పసల కనక సుందర రావు, బిజెపి నియోజకవర్గ ఇన్ చార్జ ఈతకోట తాతాజీ,నరిసే సోమేశ్వరరావు, కాపు సామాజిక వర్గం ప్రముఖులు నంద్యాలకృష్ణమూర్తి, గుండుబోగుల నాగు, యగ్గిన నాగబాబు, కాపు సంఘం నాయకులు మాకా శ్రీనివాసరావు లు మాట్లాడారు. ఆకుల ధన శేఖర్, గార్లపాటి వీరకుమార్, పసల చంటి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కర్ రావు, తాడేపల్లిగూడెం జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, కాపు యువత నాయకులు మారిశెట్టి అజయ్ బాబు, కాపు నాడు జిల్లా నాయకులు చినిమిల్లి వెంకటరాయుడు, యూత్ లీడర్ కొట్టు విశాల్, ఏఎంసీ మాజీ చైర్మన్ గుండు భోగుల వెంకటరమణ, విజయవాడ శ్రీ కనకదుర్గ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ప్రత్యేక ఆహ్వానితులు చెన్నా జనార్దన్ రావు, దారపు రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
సోమవారం,
11 డిశంబర్ 2023



## మానవ హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి



**భీమవరం, మేజర్ న్యూస్:**నేడు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా భీమవరం ప్రత్యేక ఉప కారాగారం నందు జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు 1వ అధనపు జూనియర్ సివిల్ జడ్జి జి. సురేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పుట్టిన ప్రతి మనిషి తన హక్కులను కలిగి ఉంటాడని,ఆ హక్కులు మన భారత రాజ్యాంగంలో పార్ట్ 3 లో వివరించడం జరిగిందన్నారు.. కులం, మతం, ప్రాంతం, స్త్రీ,పురుషుడు అనే బేదాలు లేకుండా అందరికీ సమానంగా మానవ హక్కులు కల్పించడం జరిగినది. ప్రతి ఒక్కరూ ప్రాథమిక హక్కుల విధులపై అవగాహన కల్గి ఉండాలి. అందులో ముఖ్యంగా సమానత్వపు హక్కు స్వాతంత్రపు హక్కు మత స్వాతంత్రపు హక్కు విద్యా హక్కు మొదలగునవి ఉపయోగించుకోవాలని సూచించారు.మానవ హక్కులను ఎవరైనా ఉల్లంఘిస్తే వాటిని కాపాడుకోవడం కోసం రాష్ట్ర జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసి సత్వర న్యాయం పొందవచ్చన్నారు.ఉచిత న్యాయ సలహా దారులు ఎన్. సుధీర్, డి. రవి కిరణ్, జైల్ పర్యవే క్షణాధికారి డి. వెంకటగిరి పాల్గొన్నారు. రవి కిరణ్ ముద్దాయిలకు పండ్లు పంపిణీ చేశారు.

## తెన్నేటి మాస్టారుకు 'తెలుగు వెలుగు మహానంది' జాతీయ పురస్కారం



**భీమవరం.మేజర్‌న్యూస్:**తెలుగు వెలుగు సాహితీ వేదిక వారు జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆదివారం విజయవాడ బాలోత్సవ్ భవన్ లో నిర్వహించిన జాతీయ సాంస్కృతిక సంగీత సాహిత్య నృత్య సమ్మేళనం–2023 లోపశ్చిమ గోదావరి జిల్లా సాహితీ వేత్త, పాలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు మాస్టారు అక్షర కిరీటి శ్రీ తెన్నేటి లక్ష్మీనరసింహ మూర్తి గారికి సాహితీ సేవారంగంలో ""తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారాన్ని"చ్చి సన్మానించారు.తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ బ్రహ్మశ్రీ పోలోజు రాజ్ కుమారాచార్యులు, జాతీయ కన్వీనర్లు శ్రీ డాక్టర్ రంగిశెట్టి రమేష్ , బ్రహ్మశ్రీ డాక్టర్ వలబోజు మోహన్ రావు, విశిష్ట అతిథి పెద్దింటి యోహాను చేతుల మీదుగా తెన్నేటి మాస్టారు కు మహానంది పురస్కారాన్నిచ్చి సన్మానించారు.ఈ సందర్భంగా, రుద్రరాజు ఫౌండేషన్ ఛైర్మన్ ఆర్వీయస్ రాజు , పశ్చిమ గోదావరి శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షులు డాక్టర్ యండపల్లి పాండురంగాచార్యులు, గోదావరి సాహితీ ప్రభ సభ్యులు రమా ప్రతిభ మరియు సాహితీ మిత్రులు, తెన్నేటి మాస్టారు ను అభినందించారు.

# విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి

## ఏఐటీయూసీ మహాసభ తీర్మానం





**ఏలూరు, మేజర్ న్యూస్:**32 మంది విద్యార్థి యువకుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా ప్రథమ మహాసభ తీర్మానించింది.ఏలూరు స్ఫూర్తి భవనంలో జరుగుతున్న ఏఐటియుసి ఏలూరు జిల్లా ప్రథమ మహాసభలు ఆదివారం మధ్యాహ్నం ముగిశాయి.మహాసభ చేసిన తీర్మానాలు నిర్ణయాలను ఏఐటియుసి ఏలూరు జిల్లాకు ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి శ్రీనివాస డాంగే, కంకిపాటి బుచ్చిబాబు ఆదివారం పత్రికలకు విడుదల చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను ప్రైవేటుపరం చేయవద్దని మహాసభ డిమాండ్ చేసింది.

అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన సంఘం బోర్డుని నియమించి కనీస వేతన జీవోని విడుదల చేయాలని స్కీం వర్కర్లైన అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసే కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించి కనీస వేతనం నెలకు 26,000 రూపాయలు ఇవ్వాలని భవన నిర్మాణ కార్మికుల సంబంధించి కార్మిక శాఖలో పెండింగ్లో ఉన్న క్లైమ్లను క్లియర్ చేయాలనితీర్మానించింది. గ్రామీణ ప్రాంతాలలో గ్రీన్ అంబాసిడర్గా పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం నెలకు 10వేల రూపాయలు వేతనం చెల్లించాలని స్కూల్ ఆయాలకు మధ్యాహ్న భోజన పథకం వర్కర్లకు ఇస్తున్న వేతనాల్ని పెంచాలని ఏలూరు కార్పొరేషన్ నూజివీడు జంగారెడ్డిగూడెం చింతలపూడి పురపాలక సంఘాలలో నగరపాలక పంచాయతీలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఇస్తున్న హెల్త్ అలవెన్సును ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగ సిబ్బందికి ఇవ్వాలని మహాసభ తీర్మానం చేసిందని వారు తెలిపారు.

ఈపీఎఫ్ 95 పెన్షన్ స్కీమ్ పెన్షన్లను పెంచాలని ఢిల్లీలో జరుగుతున్న ఆందోళనకు ఏఐటీయూసీ ఏలూరు జిల్లా మహాసభ మద్దతు తెలుపుతూ తీర్మానం చేసినట్లు వారు తెలిపారు.అనంతరం ఏలూరు జిల్లా ఏఐటియుసి 29 మంది సభ్యులతో కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా రెడ్డి శ్రీనివాస డాంగేకంకిపాటి బుచ్చిబాబు ఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షులుగాకేకృష్ణమాచార్యులు ఉపాధ్యక్షులుగా బండి వెంకటేశ్వరరావు జిఅంజమ్మ బిరాంబాబు భజంత్రీ శ్రీనివాసరావు ఉప ప్రధాన కార్యదర్శులుగా చాట్లపుల్లారావు తొర్లపాటి బాబు కోశాధికారిగా పుప్పాల కన్నబాబు సహాయ కార్యదర్శులు గా ఏ అప్పలరాజు ఏ రాజు కే సైదా కేవిగ్నేష్ మహాసభ ఎన్నుకుందని శ్రీనివాస్‌డాంగే బుచ్చిబాబు తెలిపారు.

## 1980 పూర్వ విద్యార్థుల కలయిక
## పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సందడి



**బుట్టాయిగూడెం: మేజర్ న్యూస్ :** నాటి విద్యార్థులంతా కష్టసుఖాల్లో పాలుపంచుకుందామని భవిష్యత్తులో సహాయ సహకారాలు చేసుకుంటూ ముందుకు సాగుదామని 1980 సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థులు తెలిపారు.బుట్టాయిగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్లో 1980 సంవత్సరంలో 10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కలయిక బుట్టాయి గూడెంలో ఆదివారం ఏర్పాటు చేశారు. నాటి విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పాఠశాల కల యతిరిగి సందడి చేశారు. చిలుకూరి.లక్ష్మీనారాయణ పూర్వ విద్యార్థులు అందరూ ప్రతీ సంవత్సరం కలుసుకొని కష్టసుఖాలులో పాలుపంచు కొందామని కోఆర్డినేటర్ గుండుబెని.నర్సింహారావు అన్నారు.ఈ కార్యక్రమం ఆసాంతం అద్భుతంగా నిర్వహించినందుకు చిలుకూరి. లక్ష్మీనారాయణ ను,గుండుబెని. నర్సింహరావు ని పలువురు విద్యార్థులు కొనియాడారు. ఈకార్యక్రమంలో తెల్లం.సత్యనారాయణ, బోగవల్లి. వేంకటేశ్వర రావు,వేణు,బంగారు పాప, స్వరాజ్యలక్ష్మీ, సుభాషిణి, కరాటం.టేమోజెన్,ఉడత.సత్యనారాయణ,మద్దిపాటి.భాస్కర్ పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన ప్రతి కౌలు రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది

### వైసిపి ఉండి ఇన్చార్జి పివిఎల్ నరసింహరాజు



**పాలకోడేరు,మేజర్ న్యూస్:**ఇటీవల సంభవించిన తుఫానువల్ల అకాల వర్షాలకు రైతులు పంట నష్టపోయారని పివిఎల్ నరసింహరాజు అన్నారు శనివారంనాడు గొరగనమూడి పాలెం విస్సాకోడేరు గ్రామములలో ముంపునకు గురియై మొలకెత్తిన వరి పంటను పరిశీలించారు ఈ సందర్భంగా పంట నష్టపోయిన కౌలు రైతులతో ఆయన మాట్లాడుతూ ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని వర్షానికి తడిసి మొలకెత్తిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు హామీ ఇచ్చారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతులకు కౌలు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందించేందుకు ఇప్పటికే పంట నష్టాన్ని అంచనావేసేందుకు అధికారులకు ఆదేశాలిచ్చారని వివరించారు రైతులు అధైర్య పడవద్దని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపిపి చంటిరాజు సర్పంచులు చాంబర్ అధ్యక్షులు భూపతిరాజు వంశి కృష్ణరాజు గొరగనమూడి గ్రామా సర్పంచ్ గొట్టుముక్కల వెంకట శివరామరాజు మాజీ సర్పంచ్ చెల్లబోయిన పాపారావు పంపన రామకృష్ణ విస్సాకోడేరు సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ సంబంధిత అధికారులు కౌలు రైతులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**పెదవేగి, మేజర్ న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న పెదవేగి మండలం కూచింపూడి గ్రామానికి చెందిన దేవరపల్లి చిన్నబాబుని ఎమ్మెల్యే పరామర్శించారు. ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అందజేశారు.

## 'చిన్నం'కు పెరుగుతున్న మద్దతు



**నూజివీడు, మేజర్‌న్యూస్ :** త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగుతున్న మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్యకు రోజురోజుకు వివిధ వర్గాల మద్దతు పెరుగుతోంది. సుంకొల్లు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషోర్ ఆదివారం నాడు చిన్నం రామ కోటయ్యకు మద్దతు ప్రకటించారు. గతంలో కిషోర్ తెలుగుదేశం పార్టీలో కూడా పనిచేశారు. ప్రస్తుతం ఈయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. చిన్నం రామకోటయ్య ఆహ్వానం మేరకు కిషోర్ మద్దతు ప్రకటించారు. వచ్చే ఎన్నికలలో చిన్నం రామకోటయ్య విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కిషోర్ తెలిపారు.

## నాలుగు డిపోల నుండి భక్తుల కోసం ప్రత్యేక రవాణా సౌకర్యం

### – ఆర్టీసీ అధికారి వీరయ్య చౌదరి వెల్లడి



**భీమవరం,మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లాలోని నాలుగు డిపోల నుంచి భక్తుల సౌకర్యార్థం పంచరామ దర్శని, ఏకాదశరుద్రుల యాత్ర, శివ కేశవ దర్శిని, అరుణాచలం, మన్య సీమ దర్శని వంటి యాత్రలను అందుబాటులోనికి తీసుకురావడం జరిగిందని జిల్లా ప్రజా రవాణా అధికారి అడ్డగడ వీరయ్య చౌదరి తెలిపారు. వీటితోపాటుగా శబరిమలై వెళ్ళు స్వాములకు కూడా బస్సు సౌకర్యం కల్పిస్తునట్లు తెలిపారు. అరుణాచలం, పంచరామ క్షేత్ర దర్శిని యాత్రలకు భక్తుల నుంచి విశేష స్పందన రావడం చాలా సంతోషమని అన్నారు. ఆర్టీసీ అందుబాటులోకి తీసుకువచ్చిన యాత్రలు వాటి వివరాలు.అరుణాచలంపంచభూత లింగ క్షేత్రాలలో ఒకటితమిళనాడులోని తిరువన్నమలై.ప్రతి నెల పౌర్ణమి రోజున గిరిప్రదక్షిణ చేయు నిమిత్తం భక్తుల కోరిక మేరకు ఈ యాత్రను ప్రారంభించడం జరిగింది.పంచారామాలు కోనసీమ జిల్లా లోని ద్రాక్షారామం, కాకినాడ జిల్లాలోని కుమారారామం, పశ్చిమ గోదావరి జిల్లాలోని క్షీరారామం, భీమారామం, పల్నాడు జిల్లా లోని అమరా రామం.శివకేశవ దర్శిని ముక్తేశ్వరం – కుండలేశ్వరం– మురమళ్ళ – అప్పనపల్లి – అంతర్వేది – పాలకొల్లు.ఏకాదశి రుద్రుల యాత్ర. విశ్వేశ్వర రుద్రుడవ్యాఘేశ్వరం మహాదేవ రుద్రుడు – కె. పెదపూడిశ్రీ మన్మహాదేవరుద్రుడు పుల్లేటికుర్రు సర్వేశ్వర రుద్రుడు– గంగలకుర్ర అగ్రహారం సదాశివ రుద్రుడు – గంగలకుర్రుమృత్యుంజయ రుద్రుడు – పాలగుమ్మ నీలకంఠ రుద్రుడు – మొసలపల్లి కాలాగ్ని రుద్రుడు – ముక్కామల త్రికాగ్నికాలరుద్రుడు నేదునూరు త్రిపురాంతక రుద్రుడు – వక్కలంక త్రయంబకేశ్వర రుద్రుడు – ఇరుసుమండ.మన్యసీమదర్శిని కోరుకొండ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, సీతపల్లి బాపనమ్మ గుడి, మారేడిమిల్లి కాఫీ గార్డెన్స్, మిరియాల గార్డెన్స్, రబ్బరు ప్లాంటేషన్, ఔషద మొక్కలు, జలతరంగిణి (జలపాతములు), వ్యూ పాయింట్, పాములేరు వాగు దర్శించి తిరుగు ప్రయాణంలో రాజమండ్రి ఇస్కాన్ టెంపుల్,పుష్కరాల రేవు సందర్శించవచ్చు అని తెలిపారు.

## రాముని గట్టు ఆలయం వద్ద సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

**ఆలయ అభివృద్ధికి రూ.5 లక్షల విరాళం**
**:గారపాటి చౌదరి దంపతులను సత్కరించినఆలయ కమిటీ సభ్యులు**





**చింతలపూడి, మేజర్‌న్యూస్:** చింతలపూడి మండలం యర్రగుంటపల్లి–మక్కినవారిగూడెం శ్రీరామ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం(రాముని గట్టు) వద్ద ఆదివారం కార్తీక వన మహోత్సవంలో భాగంగా నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, రేణుక దంపతులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి వచ్చి పూజ కార్యక్రమాలు పాల్గొన్నారు. అంతకుముందు రాముడి గట్టుపై కొలువై ఉన్న శ్రీ రామ లింగేశ్వర స్వామి వారిని గారపాటి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి ఐదు లక్షల రూపాయల విరాళం అందించి సహకరించిన గారపాటి సీతారామాంజనేయ చౌదరి,శ్రీమతి రేణుక దంపతులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వి.సత్యనారాయణ శాస్త్రి,పి సోమశేఖరా ఆచార్యులు, గేడా శ్రీధర్,పిన్నమనేని రాము, సోమసుందర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి వైఎస్సార్ భీమా అందజేత
### : ఎంపీటీసీ రాణి మేకల



**ఆగిరిపల్లి, మేజర్ న్యూస్ :** మండల పరిధి అమ్మవారి గూడెం గ్రామంలో రాణ మేకల మద్ది రామయ్య అనారోగ్యంతో మరణించారు. శనివారం ఆ కుటుంబానికి వైఎస్సార్ భీమా తరుపున మట్టిఖర్చుల కోసం రూ.10000 లను స్థానిక ఎంపీటీసీ సభ్యులు అందచేసిన ఎంపీటీసీ రాణిమేకల సత్యనారాయణ (లాయరు), అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రాణిమేకల శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షుడు మల్లంపల్లి రవి శేఖర్, రాణిమేకల కొండలు తదితర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఎస్ఆర్ వాకర్స్ వన సమారాధన



పెదవేగి,మేజర్‌న్యూస్: ఏలూరు జిల్లా పెదవేగి మండలం స్థానిక గోపన్నపాలెం లో ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు తుంపాల వెంకటేశ్వర్ మాట్లాడుతూ నన్ను అధ్యక్షులుగా ఎన్నుకున్న నాటినుండి ఇప్పటివరకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న వాకర్స్ మిత్రులందరికీ ఈ సభ ముఖంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని అన్నారు.వాకర్స్ అసోసియేషన్ రీజినల్ కౌన్సిలర్ అక్బర్ మాట్లాడుతూ ఆల్వాల్ దాస్ వాకర్స్ అసోసియేషన్ స్థాపించారని, నడువు – నడిపించు అనే నినాదంతో వైజాగ్ లో ప్రారంభించిన నాటినుండి అసోసియేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరూ కూడా ఆరోగ్యంగా జీవించడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు . రవి దర్బార్ బత్తి అధినేత ఎన్ జగదీష్ న్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యం కాపాడుకునే విషయంలో మగవారితో పాటు ఆడవారి కూడా ఉదయాన్నే వాకింగ్ చేయడం ఎంతో అభినందించ వలసిన విషయమని అన్నారు . ఏలూరు అధ్యక్షురాలు మేరీ మాణిక్యం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు . మాజీ అధ్యక్షులు విగ్నేష్ మాట్లాడుతూ తుంపాల వెంకటేశ్వరరావు స్వతగా మృదు స్వభావని ఆయన మన ఏలూరు వాకర్స్ అసోసియేషన్ను అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని అన్నారు .మహిళా అధ్యక్షురాలు మేరీ మాణిక్యం మాట్లాడుతూ ఇలా వన సమారాధన ఏర్పాటు చేసి అందులో మా మహిళలను తగిన గుర్తింపు ఇవ్వడం మాకు ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. అనంతరం తుంపాల వెంకటేశ్వరరావు అధ్యక్షులు వారిని అసోసియేషన్ సభ్యులు ఘనంగా దుస్సాలువతో బొకేలతో సత్కరించారు. వన సమారాధన కార్యక్రమంలో పిల్లలకు ఆడవారికి పలు సాంస్కృతి కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను బహుకరించారు .ఈ కార్యక్రమంలో సీనియర్ వర్కర్స్ వాసవి సుబ్బారావు , సత్తార్ , రెడ్డిగారు ,ఆంజనేయులు, లాల్ సాహెబ్, నారా శేషు, బాలసుబ్రహ్మణ్యం, పెద్ద పాటి జగదీష్, నజీర్, గొంతిన రామకృష్ణ, గవ్వ నారాయణరావు, జల్లా వీరభద్రరావు, జంప సూర్యనారాయణ, మాధవరావు, మురళి,రవి, శ్రీను,రాంబాబు, కిలపరచి వెంకటేశ్వరరావు మహిళా వర్కర్ వరలక్ష్మి పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో పార్టీకోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలి: వైసీపీ యువ నాయకులు చంటి నాయన



**ఆగిరిపల్లి మేజర్ న్యూస్:**రాబోయే ఎన్నికల్లో పార్టీకోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని వైసీపీ యువ నాయకులు,నూజివీడు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు తనయులు మేకా వేణు గోపాల అప్పారావు(చంటి నాయన)అన్నారు. మండల పరిధి అమ్మవారు గూడెం గ్రామానికి చెందిన మల్లంపల్లి రవి శేఖర్ను వైఎస్సార్ సిపి మండలం ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమించిన సందర్భంగా శనివారం చంటి నాయన శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు పల్లగాని నరసింహరావు, జిల్లా పార్టీ కార్యదర్శి మచ్చా హరిబాబు, జడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు, అత్తి మురళీ, వాకాసక్కేశ్వరరావు, పి లక్ష్మణరావు, రానిమేకల సత్యనారాయణ ఎంపీటీసీ,రానిమేకల శ్రీనివాసరావు, లాజర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఒకప్పుడు వనభోజనం.. ఇప్పుడు రాజకీయ కుల భోజనం





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఒకప్పుడు వన సమారాధన భోజనాలు కాలనీల వాసులు అన్ని కులాలు కలిపి భోజనాలు ఐకమత్యంతో స్నేహపూర్వకంగా జరిగేవి, రాను రాను రోజుల్లో ఈ వనభోజనాలను రాజకీయ నాయకులు కుల పెద్దలు లబ్ధికోసం వన భోజనం పేరు చెప్పి కుల సంఘాల పేరిట వనభోజనాలు జరుగుతున్నాయి, పైగా కొన్ని కులాలు విచిత్రంగా మహానుభావులను సైతం కులాలు అంటగడుతున్నారు, భోజనాలు జరిగే ప్రదేశంలో సినీ నటులను ఆయా కులాలకు సంబంధించిన నటుల ఫ్లెక్సీలు అలాగే ఆర్యవైశ్యులు మహాత్మా గాంధీ పొట్టి శ్రీరాములు ఫ్లెక్సీలు పెట్టడం, కుమ్మర సామాజిక వర్గం కవయిత్రి మొల్ల ఫ్లెక్సీలు పెట్టడం, యాదవులు శ్రీకృష్ణుని ఫ్లెక్సీలు పెట్టడం, క్షత్రియులు అల్లూరి సీతారామరాజు ఫ్లెక్సీలు, కాపు సామాజిక వర్గం శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాలను పెట్టడం, విశ్వబ్రాహ్మణులు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఫ్లెక్సీలు పెట్టడం, శెట్టిబలిజలు సర్వాయి పాపన్న, బ్రాహ్మణులు ఆదిశంకరాచార్యుల వారిని ఇలా అనేక సామాజిక వర్గాలు ఈ విధంగా మహామహులను అందరూ ఆదరించే చారిత్రాత్మకమైన మహానుభావులను వాడుకోవడం దురదృష్టకరమని కొందరు ఆవేదన చెందుతున్నారు

## 34 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**ఏలూరు, మేజర్ న్యూస్ :** కరణం కుమార్, రీజినల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారి, ఏలూరు వారికి రేషన్ బియ్యం అక్రమముగా రవాణా జరుగుచున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచార%శీ% ప్రకారం వారి ఆదేశాల మేరకు ఏలూరు మండలం తంగెళ్ళమూడి జాతీయ రహదారి శ్రీ లక్ష్మి ఫ్యామిలీ రెస్టారెంట్ వద్ద అక్రమంగా రవాణా అవుతున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు.ఏపీ 39యూఎల్ 6769 నెంబరు గల అశోక్ లైలాండ్ దోస్త్ ప్లస్ వాహనము ఆపి విజిలెన్సు, రెవిన్యూ, పౌర సరఫరా అధికారులు తనిఖీ చేయగా 34 క్వింటాళ్ళ రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుచున్నట్లు గుర్తించి స్టాక్, వ్యాను ఓనర్ కం డ్రైవర్ అయిన ప్రత్తిపాడుకు చెందిన సొంపరెడ్డి ఆనంద్ ను ప్రశ్నించారు. వీరవల్లి మండలం సగ్గూరు గ్రామ ఎండియు ఆపరేటర్ రాజేష్, వేరొక వ్యక్తి నుండి అతని భాగస్వామి పున్యతుల పద్మనాభం కిలో బియ్యం రూ .20లకు కొనుగోలు చేసి రాజమండ్రి ఏరియా లో ఎక్కువ రేటుకు అమ్ముచున్నట్లుగా తెలియచేసారు. ఈ తనిఖీలో రూ .1 లక్ష 36వేల విలువ కలిగిన బియ్యం, రూ.8 లక్షలు –లు వాహనము సీజ్ చేసి సొంపరెడ్డి ఆనంద్, పున్యతుల పద్మనాభం, ఆపరేటర్ రాజేష్ అను వారిపై నిత్యవసరవస్తువుల చట్టం 1955 ప్రకారం వారిపై కేసు నమోదు చేయడమైనది. ఈ తనిఖీ నందు విజిలెన్సు ఎస్ ఐ సి హెచ్.రంజిత్ కుమార్ రెవిన్యూ, పౌర సరఫరా అధికారులు పాల్గొన్నారు.

## పెద్ద గోపురంలో రుద్ర హోమం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పంచారామక్షేత్రం శ్రీక్షీరారామలిం గేశ్వర స్వామివారిదేవస్థానంలో ఆదివారం రుద్రహోమం నిర్వహించడం జరిగినది.ఈ హోమంలో 24 మందిదంపతులు పాల్గొన్నారు అలాగే శ్రీ స్వామి వారికి లక్ష ముత్యాలపూజ మరియు లీలకళ్యాణం జరిగినది ఈ కల్యాణంలో 42 మంది దంపతులు పాల్గొన్నారు వీరికి శ్రీస్వామి వారి శేషవస్త్రములు ప్రసాదములు ఇవ్వడం జరిగినది అలాగే ఈ పూజా కార్యక్రమ ఏర్పాట్లు ఆలయ ధర్మకర్తల చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు పర్యవేక్షించారు అలాగే ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు. ఈ హోమం కళ్యాణం జరిపించిన యాజ్ఞకబ్రహ్మ భమిడిపాటివెంకన్న యాళ్ల సూర్యనారా యణ కార్యనిర్వాహణాధికారి తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులకు సాధారణ జీవితాన్ని ప్రసాదించే కృత్రిమ అవయవాలు



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** పుట్టుకతో గానీ, ప్రమాదంలో గానీ అవయవాలు పోగొట్టుకున్న దివ్యాంగులు కృత్రిమ అవయవాలను ధరించడం ద్వారా సాధారణ జీవితం గడపవచ్చని జెన్ కంపెనీ అధికార ప్రతినిధి సుంద్రు సాయి ప్రజ్వల్ అన్నారు.మండలము తోటపల్లి గ్రామం శివారులో గల హీల్ –ఎలిజబెత్ ఫాంటన్ లెగసి ఆఫ్ హోప్ కృత్రిమ అవయవ కేంద్రం లో ఆదివారం జెన్ కంపెనీ తరపున 10 మంది దివ్యాంగ విద్యార్థుల కు కృత్రిమ కాళ్ళను అందచేశారు. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరుకు చెందిన ఎస్.దుర్గా జైష్ణవి, ఉంగుటూరు కు చెందిన షేక్. మహబున్ని, విజయవాడకు చెందిన గోలి.గురు చరణ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వానపల్లికి చెందిన ఇళ్ల. భగవాన్, పల్నాడు జిల్లా కారంపూడికి చెందిన అల్లూరి.విజయలక్ష్మి, పిడుగురాళ్ల కు చెందిన నంద్యాల పద్మ, ప్రకాశం జిల్లా త్రిపురాంతకం కు చెందిన కొమ్మాది.వెంకట పవన్ లోకేష్, బాపట్ల జిల్లా మద్దిపాడుకు చెందిన పులిమి ప్రేమ జ్యోతి, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా దోర్నాకల్ కు చెందిన ఉసికిల రాహుల్‌లకు కృత్రిమ కాళ్ళు అందచేసిన సందర్భముగా ఆయన మాట్లాడారు.ఆర్థిక పరిస్థితులు, వైకల్య ఆటంకాలు,జీవిత లక్ష్య సాధనకు అవరోధం కాకూడదన్నారు. ఈకార్యక్రమంలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.కోనేరు సత్యప్రసాద్, హీల్ క్యాంపస్ చైర్మన్ పిన్నమనేని ధనప్రకాష్, సి.ఈ. ఓ. కూరపాటి అజయ్ కుమార్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్. గుప్తా, లయన్ తేజ్ రాజ్ సోలంకి, మార్కెటింగ్ మేనేజర్ జోస్యుల శ్రీరామ్ పవన్, సీనియర్ టెక్నీషియన్ కె.చిన్నా, కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.